# తన రాజ్యములోనికి దేవుడు మానవుని ఆహ్వానించును

**పాఠ్యోద్దేశం :** మానవాళిని, విశ్వమును దేవుడు సృష్టించిన విధము ఆయన రాజ్యములో మన పాత్రకు అనుగుణమైనదని (conducive) చూపించుట.

## ఉపోద్ఘాతము

సృష్టించగల శక్తిని నీవు కలిగియుంటే నీవేమి సృష్టించియుందువు? మరియు నీవెట్లు నీ సృష్టిని రూపొందించియుందువు? సాధారణముగా సృష్టికొరకు నీవేమి కోరుదువో, దాని మీదనే నీవు సృష్టించినది ఆధారపడియుండును గదా! కాబట్టి నీవు సృష్టించిన సృష్టిలోని నీయొక్క ఉద్దేశ్యము నిశ్చయముగా నీయొక్క నమూనా చిత్రమును (design) నిర్ణయించును. తన రాజ్యము కొరకు కుమారులు కావలెనని దేవుడాశించెను. ఆయన మనలను సృష్టించిన విధము తన ఉద్దేశాను సారమైనది (compatible). మొదటి భాగములో "మానవుని గూర్చిన సత్యము" అని పేరిడిన రెండవ పాఠమును దయతో పునఃశ్చరణ చేయుడి (review). దేవుడు, మానవుడు, మరియు విశ్వము, దేవుడు కోరిన సృష్టిని అనగా ఆయన రాజ్యములో కుమారులను గ్రహించుటకు సంయుక్తముగా (interact) ఎట్లు పనిచేయునో ఈ పాఠములో చూప గోరెదము.

## పాఠము

మనలో నాటబడిన లేక సహజమైన కొన్ని కోరికలను మనము కలిగియున్నామని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు (psychologists) కొందరు సూచించిరి. ఇది యదార్థమైతే దేవుడట్లే మనలను సృజించెను. తత్ఫలితముగా, **దేవుడు విశ్వమును సృజించిన విధానము మన అవసరతలు నిర్ణయించును.** విశ్వములో మానవుడే ప్రముఖుడు (central being) కాబట్టి, విశ్వము మరియు దానికి సంబంధించినది యావత్తును మానవాళి కోసమే సృష్టించబడెను. ముందు చదువుకొనిన పాఠములో మనము చర్చించిన ఆ అయిదు సహజకోరికలు తృప్తిపరచబడునట్లు దేవుడు విశ్వమును ఎట్లు సృజించెనో ఆదికాండములోని మొదటి మూడు అధ్యాయములు బయలుపరచును. ఉదాహరణకు మన ప్రాథమిక అవసరతలైన (basic needs) ఆహారము మరియు భద్రత అనునవి సృష్టి వివరణను గూర్చిన ఆదికాండమందలి ఈ క్రిందిలేఖన భాగములో ఏర్పాటు చేయబడినవి.

> *దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను, మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిది యునైన ప్రతివృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను.* ఆది. 2:8,9

మానవుని ప్రాథమిక అవసరతలలో మరియొకటి సాంఘీక అవసరత (social needs). మనుష్యజాతికి (mankind) చెందిన యితరులను మనలో చేర్చుకొనవలయునని, వారికి చెందిన వారమై యుండవలెననియు మనము కోరుదుము. అనగా సాంఘీక అంగీకారము (social acceptance)ను మనము కోరుచున్నాము. దేవుడును, ఆయన సృజించిన మానవులను యీ అవసరతలు తీర్చుకొనుటకైన ఆయన విధానమునందు యిమిడియున్నారు. సాంఘీకపరిధి (social circle)లో దైవమానవులు యిమిడియున్నారు. ఏలయనగా ఈ క్రింది లేఖనము ప్రకారము ఆయన తన పోలికతో మనలను సృజించెను.

> *దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, దేవుని స్వరూపమందు వాని సృజించెను స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.* ఆది. 1:27

స్త్రీనిగాను, పురుషునిగాను, నరులను సృజించి ఎంతో సంతోషమునిచ్చు లైంగిక వాంఛ (sex drive) అను సహజకోరికను ఆయన యిరువురికి అనుగ్రహించెను. ప్రత్యుత్పత్తి నియమము (law of procreation) చే అనేకమంది కుమారుల కొరకైన దేవుని సంకల్పమును శీఘ్రగతిని యీడేర్చుటకు (expediate) అది తోడ్పడును (ఆది. 9:1). సంతానోత్పత్తిని కలిగించు లైంగికవాంఛ, సంతానము కొరకై ఒక గృహమును నిర్మించుటయును దేవుని శ్రేష్ఠమైన విధానములో ఒక భాగమైయున్నది. ముందుగా వివాహము, ఆ మీదట లైంగికసంతృప్తి అనునది దేవుని పథకము. లైంగిక సంబంధము వివాహనికి, సహయకరము. వేరుగానుండు స్త్రీ పురుషుల నిద్దరిని ఒకటిగా చేయుటను బట్టి సంతానాభివృద్ధికంటె అధికమైన విలువ దానికిగలదు (1 కొరింథీ. 7:1-5). లైంగిక సంబంధము (sex) ఒక్కటే యిరువురిని ఆరోగ్యకరమైన రీతిలో ఒక్కటిగా చేయజాలదు. కాని వైవాహిక లైంగిక సంబంధమే అన్యదా సాధ్యపడని ప్రత్యేకమైన అనుబంధమును పెంపొందించును. వైవాహిక జంట మంచి లైంగిక సంబంధము లేకుండా నిజముగా ఏకము కాలేరు. ఆది. 2:24తో పాటు 1 కొరింథీ 6:16ను ఆలోచించుము.

**సాధించుట** (achieve) **కొరకైన** అవసరతనుకూడ తొలి పురుషునిలోను, స్త్రీ లోను దేవుడుంచెను. దేవుని మాటకీయవలసిన గౌరవము నీయక ఆదాము హవ్వలు, "మంచిచెడ్డల నెరుగ వలెనని" కోరినందున పాపము చేయునట్లు శోధించుటకు సాతానుకు అవకాశ మీయబడెను. సాధన అను కోరిక అనగా ఎరుగుట, చేయుట, ఉండుట (know, do and be), పాపమువలన పుట్టినవికావు. సాధన అను కోరిక పతనమునకు పూర్వమే ఆదాము హవ్వల స్వభావములో ఒక భాగమైయున్నది. దైవ సృష్టిలో తాము నిర్వహింపవలసిన శ్రేష్ఠమైన పాత్ర వారికీయబడెను. వృక్ష పశు పక్ష్యాదులపై వారి కాధిపత్య మీయబడినది (ఆది. 1:29,30) సాధన కొరకైన వారి అవసరతను తీర్చుకొనుటకే పాత్ర సరిపోయి యుండెడిదే! అయితే వారు ఎన్నుకొను స్వేచ్ఛ (freedom of

choice)ను కూడా కలిగియుండుట వలన సాతాను ఇవ్వజూపిన దానిని సాధించుటకు దేవుని నియమమును మీరినారు.

**ఆదాము హవ్వలను కష్టముల పాల్జేసినదేదనగా, వారియొక్క** ఎన్నిక స్వేచ్ఛ **దానితో పాటు సాధించవలెనను వారి అభిలాష**. సాధించవలెనని వారు కోరుకొనినను, ఆ కోరిక యొక్క తృప్తికి వారు సరియైన నిర్ణయము తీసుకోలేదు. గొప్ప విషయముల కొర్కైన వారి కోరికకు సాతాను ప్రోత్సహించెను (appealed). సమస్య ఏమనగా, ఇది దేవుని చిత్తముకాదు. ఏలయనగా, మంచి చెడ్డల తెలివిని మానవులు సరిగా వినియోగించలేరని దేవుడు ఎరుగును (ఆది. 3:5,22)

ఈ సందర్భములో ఆదాము హవ్వలు కావనసినదానికన్నా అధికముగా సాధించి (over achieved) పాపులై దేవుని సన్నిధిని కోల్పోయిరి. వారి డోలాయమానస్థితి (dilemma) నుండి వారిని తప్పించుటకు దేవుడు తన తొలియత్నము చేసెను. వాస్తవమునకు బైబిలులో మిగిలిన భాగమంతయు మానవుడు బయటపడు మార్గమును ఎల్లవేళలా దేవుడు ఎట్లు అనుగ్రహించు చుండునో అనుదాని వృత్తాంతమై యున్నది. మన చిత్తము నుండి బయటపడి దేవుని చిత్తములోనికి ప్రవేశించుటే ఆ మార్గము. దేవుని చిత్తమెచట గైకొనబడుచుండునో అచట దేవుని రాజ్యముండును. రాజ్యములో కుమారులను కలిగియుండుటకైన ఆయన సంకల్పమును, ఆదాము హవ్వలు పాపము చేసినపుడు దేవుడు విడిచిపెట్టలేదు. మానవులను తిరిగి తనయొద్దకు మళ్లించుకొనుటకు ప్రకృతి నియమములను దేవుడు నేర్పుగా వాడుకొని (manipulate) యుండెను. ఆదాము స్వభావము నందు జన్మించిన మానవజాతికి భౌతిక దేహములోని జీవితము దుర్భరమైనది. మనలో ప్రతివారిలో దేవుడు సృజించిన సహజ అవసరతలు ఇంకా తృప్తి కొరకు వెదకుచుండగా, సంతృప్తి పరచుకొనే మార్గాన్ని దేవుడు వేదనమయము చేశాడు (ఆది. 3:16-19; రోమా 8:18-25)

ఆదాము హవ్వలను జీవవృక్షమునుండి తొలగించి, **భౌతికమరణము** అను ప్రక్రియ నారంభించి దేవుడు మానవులకు మొదటి సహాయము చేసెను. (ఆది. 3:22-24) భౌతికమరణము దేవుని రాజ్యములోని ఆశీర్వాదములలో యొక ఆశీర్వాదము. అయితే, మన భౌతిక శరీరములో మంచి చెడ్డల తెలివితో మనము పోరాడుచున్నాము. వాస్తవము నెరిగినప్పుడే భౌతిక మరణము ఆశీర్వాదముగా తోచును. దేవుడు మానవునికి ఈ తెలివి నీయలేదు. ఏలయనగా మనము దానిని ఉపయోగించలేమని దేవుడెరుగును. ఇది మనకిప్పుడు తెలిసినది గదా!

ఆదికాండము మొదటి మూడు అధ్యాయములను అధ్యయనము చేయుట ద్వారా సృష్టివిషయమైన దేవుని సంకల్పమును మనము నేర్చుకొందుము. భూమిపై ఏదెనులో దేవుని రాజ్యమును చూచెదము. అలాగుననే దైవమానవ స్వభావములను గూర్చి నేర్చుకొనగలము. ఉదాహరణకు సృష్టినిగూర్చిన ఆదికాండగ్రంథ వివరణలో దేవునియొక్క శక్తిని ప్రేమను పరిపూర్ణతను మానవునికి స్వయంనిర్ణయవకాశమిచ్చుటలో ఆయన అభీష్టము, సార్వభౌమత్వము మరియు జ్ఞానములను మనము చూచెదము (ఆది. 1:1,28,31; 2:16,17,19). దేవునియొక్కయు, మానవుల యొక్కయు, స్వభావములను గ్రహింప ఆసక్తి కనుబరచినపుడే మన బైబిలు పతనములోని విలువ అధికముగా నుండగలదు. బైబిలులోని **దైవమానవ సంఘటనలను** గూర్చిన పతనము ద్వారా ఇది జరుగగలదు. దేవుడును, మానవుడును, నేరుగా తారసిల్లిన ప్రత్యేక సందర్భముల (confrontation)లో వారి ప్రవర్తనలను పరిశీలించుటద్వారా ఇరు పక్షముల స్వభావములను గూర్చి నేర్చుకొనగలము. ఇప్పుడొక సంఘటనను (encounter) ఆలోచించెదము.

దేవునికి అవిధేయుడైన మీదట ఆదాముయొక్క తొలి ప్రతిస్పందన, భయము. (ఆది. 3:10). ఆ మీదట ఆదాము మనయొక్క స్వభావములో ప్రాథమిక భాగముగా కనుపించుదానిని కనుపరచియున్నాడు. ఏ సమయమందైనా మనము చెడ్డవారముగా అగుపడితే (put in a bad light) అనగా, మన అసలు స్వరూపము (self image)ను ఏదో ఒకటి బయటపెట్టుచుండినపుడు (threatened) ఒక విధమైన రక్షణ తంత్రము (defence mechanism)ను ఉపయోగింప సాహసింతుము. ఈ విషయములో ఆదాము హేతువాదము (rationalization)ను ఉపయోగించెను. హవ్వ వలన కాకుండినయెడల తాను పాపము చేసియుండెడివాడు కాడని అతడు వాదింపసాగెను (ఆది. 3:8-13). భౌతిక కష్టముల ద్వారా శిక్షించుట దేవుని ప్రతిక్రియయైయున్నది (ఆది. 3:14-19). ఈ విధమైన శిక్షణ వినియోగించుట దేవుడెన్నడును విరమించుకొనలేదు. మనలో అనేకమంది కనుబొమ్మలనుండి స్రవించు స్వేద బిందువుల ద్వారానే ఇప్పటికిని ఆహార సంపాదన గావించుచున్నాము. ఈలాగున మన పరలోకపు తండ్రిని గూర్చి మనము కొంత నేర్చుకొనగలుచున్నాము. దేవుడు అకారణముగా మారడు (arbitrarily).

మనలను గూర్చియు మనమెట్లు తెలుసుకొనగలమో చూచుటకు మరియొక దైవమానవ సంఘటన (God-man encounter) ను మనమాలోచించెదము. మనమాశించిన అంగీకారమును సంపాదించుకొనుటకు అన్నిమార్లు మనము దేవునికి లోబడనిష్టపడకపోయినను, మానవులు దేవుని అంగీకారమును కోరుదురని, తృణీకరింపబడిన కయీను అర్పణ వృత్తాంతము బయలు పరచును. కయీను నుండి కలిగిన ఉద్వేగ ప్రతిక్రియ (emotional reaction) కోపము. సహనము మరియు ఆలోచన చెప్పుటయనునవి దేవునిచే కనుపరచబడెను (ఆది. 4:1-7). కయీను కోపము సమాన అంతస్థుగల సన్నిహితునిపై చూపబడిన కౄరప్రవర్తనలో బహిర్గతమైనది. ఈ సందర్భములో కయీను కోపానికి గురి అయినవాడు అతని తమ్ముడైన హేబెలు. కయీను పోటీ (competition)ను తొలగింపయత్నించెను (ఆది. 4:8). ఈ రక్షణ తంత్రము **స్థానమార్పిడి** (displacement) అని పిలువబడుచున్నది. అనగా కయీను తనపై తనకు కలిగిన ద్వేష భావములను ఇతరులపైకి ప్రసరింప (project) చేసి యుండెను. నరహంతకుడుగా తన నూతన వ్యక్తిత్వము తనకు

తారసమైనప్పుడు (comforted) కయీను అబద్ధమాడెను (ఆది. 4:9). **మనము ప్రయోగించు రక్షణ తంత్రములలో అధికభాగము ఒక విధమైన అబద్ధరూపమే.** మనలను గూర్చి మనకే అంగీకారము కాని మన దృక్పథము నుండి మనలను కాపాడుకొనుటకు మనము అబద్ధమాడుదుము. దేవుని కుమారులుగా మహిమాన్వితమైన పాత్ర కలిగి యుండునట్లు మనము సృష్టించబడినందున, అంతకంటె తక్కువస్థాయి పాత్రను గౌరవమైనదిగా మనము స్వీకరించలేము. భౌతిక కష్టముతో శిక్ష నిచ్చుట ద్వారా కయీను పాపమునకు దేవుడు ప్రతిస్పందించెను. కయీనును తన ప్రజలనుండి కూడా ఆయన వేరు చేసెను. అయినప్పటికిని అతనికి కాపుదల అనుగ్రహింపబడెను (ఆది. 4:11-15)

కయీను వ్యక్తిత్వముయొక్క భ్రష్టత్వము స్వచిత్తమునుండి (Self will) కోపమునకు, కోపము నుండి నరహత్యకు, నరహత్యనుండి అబద్ధమునకు, అబద్ధము నుండి భయమునకు చార్టు (charted) గీయబడగలదు. శిక్షణ, ఎడబాటు, అ పిమ్మట వ్యక్తిగా కయీను కొరకైన భవిష్యత్ రక్షణ అనునవి దేవుని వైఖరియై యుండెను. కయీను స్వేచ్ఛను (volition) కబళించ కుండగానే వాని చిత్తమును, చర్యలను దేవుడు తన స్వంత చిత్తము క్రిందికి తెచ్చుటకు ప్రయత్నించియుండెనని స్పష్టముగా చూడగలము.

మనము కలిగియుండకూడదని ఆయన అనుకొనిన తెలివిని మనము కలిగి యున్నను **మానవుని దేవుడెన్నడును తిరిగి రూపొందించలేదనియు** గ్రహింపవలసి యున్నది. దేవుని చిత్తమును పరిధిలోనుండి మనము తొలగిపోయినపుడు, ప్రాథమిక ఉన్నత అవసరతలకొరకైన సంతృప్తికను గొనుట మరింత కష్టతరము గావించుటద్వారా మనలను, తన అధికారపరిధిలోనికి తెచ్చుటకు దేవుడు వెదకును. ఆయనపై మనము ఆధారపడినప్పుడు పరిస్థితులు చాలా మెరుగుగా నుండునని యీ పద్ధతుల ద్వారా ఆయన మనకు బోధించుటకు ప్రయత్నించును. దేవుని చిత్తము ఎచ్చట అనుసరింప బడుచుండునో అచ్చటనే దేవునిరాజ్యమున్నది. దేవుని చిత్తమునుకు వెలుపల సాతాను రాజ్యమున్నది.

మానవుల మానసిక శక్తి (faculty) యైన మంచి చెడు తెలివితో పాటు లైంగిక వాంఛ దేవుని ప్రజలపై సాతాను దాడి (attack)కి గొప్ప సాధనమాయెను. నోవహు దినములలో **వివాహము కొరకైన దేవుని నియమము** అలక్ష్యపెట్టబడి మానవుడు అథోగతి (hit the bottom) పాలయ్యెను (ఆది. 6:1-5). మానవుని హృదయ తలంపులన్నియు చెడ్డవైపోయినంతవరకు దేవుని ఆత్మ నరులతో వాదించెను. నరులను సృజించినందుకు దేవుడు సంతాపము నొందెనని లేఖనములో చెప్పబడినప్పటికిని, ఈ మాట నీతి మంతుల విషయములో వర్తించదు (ఆది. 6:5-8; యాకోబు 4:5). విశ్వాసము ద్వారా కలుగు నీతికి నోవాహు వారసుడయ్యాడు (హెబ్రీ. 11:7).

జల ప్రవాహమునకు ముందు భ్రష్టస్వభావము (corrupted self) గల నరులు బలాత్కారముతో భూమిని నింపిరి. పనికిమాలిన ఆ తరమును నిర్మూలించుటకు దేవుని ఉగ్రత పెల్లుబికినది. అయినప్పటికిని, దేవుని ప్రేమ విశ్వాస్యతలనుండి రాబోవు నాశనమును గూర్చిన హెచ్చరిక ముందుగానే అందినది (ఆది. 6:3,13; 7:13). నోవహు కాలము నాటి జల ప్రళయము వృత్తాంతము ద్వారా కూడా దైవ మానవ సంబంధమును మరల నేర్చుకొన వీలగును. దేవుని మార్గదర్శి (guide)గా, శక్తిగా మనము చూచుచున్నాము. ఆయన తన ప్రజలతో నిబంధనలు (convenants) చేసియున్నాడు. ఈనాడు ఆయన నిబంధనలను అంగీకరించుటకుగాని లేక తృణీకరించుటకు గాని ఆయన మనకు స్వేచ్ఛ ఇచ్చియున్నట్లు వారికి కూడ దేవుడు స్వయం నిర్ణయావకాశము ఇచ్చియుండెను (ఆది. 6:18,22).

ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత వారి సంతానమంతయు 700 కోట్ల మంది ప్రజలు **మంచి చెడ్డల తెలివిని పొందిరి.** తత్ఫలితముగా, ప్రతి వ్యక్తి తన యుక్తవయస్సులో ఏదో ఒక స్థితిలో పాపము చేయుచున్నాడు (రోమా5:12). అయితే దేవుడు మాత్రము వారి సహవాసమును కోరుచునే యున్నాడు. దేవుడు పరిశుద్ధుడు. అందు వలన వారి పాపములకు ప్రాయశ్చిత్తముగా మానవులు బలులు సమర్పించునట్లు దేవుడాజ్ఞాపించెను. ఆ కాలములో నీతిమంతుడర్పించిన జంతు సంబంధ దహన బలులు ఉగ్రతనుండి దేవుని మళ్ళించినవి (ఆది. 8:20; 1 సమూ. 15:22). నోవహు అర్పణ మన ఋతువులను క్రమముగా రప్పించుచున్న దేవుని వాగ్దానమునకు హేతువాయెను. అంతిమ నాశనమువరకు ఋతువులు క్రమముగా కొనసాగుచుండును. ఈ క్రింది వాగ్దానమును ఆలోచించుము.

> *అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి - ఇకమీదట నరులనుబట్టి భూమిని మరల శపించను ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యము నుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరించను. భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును కోతకాలమును శీతోష్ణములును వేసవి శీతాకాలములును రాత్రింబగళ్లును - ఉండక మానవని తన హృదయములో అనుకొనెను.* ఆది. 8:21,22

పైన చెప్పబడిన వాగ్దానము, అవిశ్వాస జనుల మరి యొక సంపూర్ణనాశనము గాక అబ్రాహాము సంతానాభివృద్ధి (exaltation)కి కూడా రంగము సిద్ధము (set the stage) చేయవచ్చును. దేవుడు నోవహు కాలములవలె ఇంకొకసారి అవి శ్వాసుల సంపూర్ణ నాశనమును తీసికొనిరాకుండ ఆయన తన మొదటి ఘనమైన విభజన కార్యక్రమమును ప్రారంభించెను. జలప్రళయము తరువాత మానవులు మరల విగ్రహారాధనతో పిచ్చిచేష్టలు (infatuated) చేయువారైరి. అయితే దేవుడీమారు దుష్టప్రజలను నాశనము చేయలేదు. అయినప్పటికిని, దుర్మార్గులలోనుండి విశ్వాసులను వేరు చేసెను (ఆది. 12:1-3). నరుల హృదయాలోచన వారిబాల్యము నుండి చెడ్డదైనందున మానవులు

దేవుని నుండి వేరుచేయబడిరి. విభజన కార్యక్రమము (separation plan) కొరకు ఇశ్రాయేలు జనాంగమును దేవుడు స్థాపించెను. ఇదే మన తదుపరి పాఠమగును.

దేవుడు కుమారులను కోరినందున, తాను వారిని రూపొందించిన రీతిలోనే ఆదాము హవ్వలను సృష్టించెను. వారిని సృష్టించిన విధానమును బట్టి ఆయన విశ్వమును తాను సృష్టించిన విధముగానే సృజించెను. దేవుని అధికార పరిధిలోనికి మానవులను తిరిగి రప్పించుటకు శిక్షణ నిచ్చుటకు దేవుడు ప్రకృతి నియమమును మార్చెను. దేవుడు యుగములన్నిటిలోను అదే కార్య క్రమమును ఉపయోగించు చుండెను.అది విఫలమైనపుడు దేవుడు పాపులనుండి తనను తాను వేరుచేసుకొనెను. అయితే సృష్టి దాని ఉద్దేశ్యమునింకను నెరవేర్చనను గ్రహించ తరుణ ముండగానే (Before it is too late) వారు తిరిగి తనయొద్దకు రావలెనని నిరీక్షించుచున్నాడు (2 పేతురు 3:8,9). లుస్త్ర పట్టణములోని విగ్రహారాధికులతో పౌలు, బర్నబాలు ఈ క్రింది మాటలు పలికిరి.

> *ఆయన గత కాలములలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువ నిచ్చెను. అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన ఋతువులను దయచేయుచు, ఆహారము ననుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలుచేయుటచేత తన్నుగూర్చి సాక్ష్యములేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి. అపొ. కార్య. 14:16,17*

నాస్తికులు లోకమును మరియు మానవులను పరికించినను సృష్టికర్తను కాంచలేరు. దేవుడు మానవులను ఎందుకు సృష్టించెనో వారు గ్రహించనంత వరకు, సృష్టిని చేయుటలోను, మనతో ఆయన వ్యవహరించు విధానములోను వ్యక్తమౌ దేవుని జ్ఞానమును ఎన్నడును చూడలేరు. లోకమును శూన్యము (chaotic) గానే దృష్టించును అగ్నిలో ఆజ్యము పోయుచుందురు (heap coals of fire upon it).

ఆదికాండములోని వృతాంతములు దేవునిని సార్వభౌమునిగా (sovereign), సంపూర్ణునిగా, ప్రేమ స్వరూపిగా బయలుపరచును. మొదటి కుటుంబ యజమానుల ద్వారా దేవుడు తన రాజ్యమును భూమిమీద కొనసాగింప యత్నించెను. పొరపాటు జరిగినప్పుడు దేవుడు, తన నిత్య రాజ్యములో కుమారులు కలిగియుండుటకు ఆయన నిర్మించిన విధానమునకు అనుగుణముగానే అవసరమైన ఏర్పాట్లుగావించెను. **ఆయన భౌతిక శ్రమలచేత క్రమశిక్షణ చర్య తీసుకొని విభజన కార్యక్రమమును ప్రారంభించెను. వారి చిత్తమును ఆయన చిత్తముగా చేస్తారని దేవుడు నిరీక్షించినాడు.**

దేవుని స్వభావమెప్పుడును మారదు, అలాగే మానవ స్వభావము కూడా మారదు. **దేవుడు మనలను సృజించిన విధముతోనే ఆయన మనతో** పనిచేయును. మానవులు తమ బ్రతుకులలో దేవుని ఆమోదమును ఇంకను కోరుచున్నారు. కాని చాలమంది దేవుని పరిపాలనను అంగీకరింప గోరుటలేదు. ఇష్టపూర్వకముగా చేసిన పనులలో మనము విఫలమైనప్పుడు, మనము కోపము తెచ్చుకొందుము. దేవుడింకను మన శీలమును బలపరచుటకు మనలను శిక్షించుచున్నాడు (హెబ్రీ. 12:5,6). ఎంత ఎక్కువగా మన శీలము బలపడునో అంత అధికముగా మన చిత్తమును దేవుని చిత్తము క్రిందికి దెచ్చుటకు మనకు సాధ్యమౌను. అయితే చిన్నబిడ్డ తన తల్లిదండ్రుల నుండి పొందునట్లు మనము కూడా ఆయన క్రమశిక్షణ చర్యను అంగీకరించాలి. నీ రాజ్యము వచ్చుగాక నీ చిత్తము పరలోకమందు నెరవేరుచునట్లు భూమియందును నెరవేరును గాక అని దేవునికి ప్రార్థించుట యేసు మనకు నేర్పించెను (మత్తయి 6:10).

## చర్చ కోసం ప్రశ్నలు

1. పాఠ్యోద్దేశమును వివరింపుము?
2. దేవుని స్థానములో ఒకవేళ నీవు వుండియుంటే మానవులను, విశ్వమును నీవెట్లు సృష్టించియుందువు?
3. ఆదికాండములోని మొదటి మూడు అధ్యాయములను చదివిన తరువాత మానవులకు సహజ స్వభావము గలదని మనమేల ఆలోచింపవలెను?
4. లైంగిక వాంఛ ఎందుకవసరమో రెండు కారణములను తెల్పుము?
5. ఆదాము, హవ్వలు ఏ సహజవాంఛ వలన ముందుగా కష్టముపాలైరి?
6. ఏదెను తోటనుండి ఆదాము హవ్వలను దేవుడు దూరపరచినపుడు మానవులకు అనుగ్రహింపబడిన ఆశీర్వాదమేమి?
7. బైబిలు పఠనమును మనమెట్లు అభివృద్ధి చేసికొనగలము?
8. మానవుని అసలు వ్యక్తిత్వము భయపెట్టబడినప్పుడు సహజముగా మానవులేమి చేయుదురు?
9. దేవుని చిత్తము క్రిందికి తెచ్చు ప్రయత్నములో దేవుడు మనలను శిక్షించుటకు దేనిని ఉపయోగించును?
10. దేవుని ఆమోదమును మానవులు కోరెదరని కయీను ఎట్లు చూపించెను?
11. కయీను వ్యక్తిత్వ పతనావస్థను చిత్రీకరించుము?
12. ఆయన ఎనిమిది మందిని తప్ప అందరిని నాశనం చేసినప్పుడు మానవ హీనదశలో ఎంత వరకు దేవుడు మానవులతో ఇబ్బంది పడ్డాడు?
13. ఆదికాండము 8:21,22 లోని దేవుని నిబంధనలు ఇశ్రాయేలు జనాంగము కొరకైన రంగమునెట్లు సిద్ధము చేసెనో వివరించుము?
14. లోకసంబంధులైన తత్వజ్ఞానులు సృష్టిలో శూన్యమునకు భిన్నమైన సంగతులను ఎప్పుడు చూడగలరు?
15. అపొస్తలుల కార్యములు 14:16,17 మానవులతో దేవుని వ్యవహార సరళిని గూర్చి ఏమి సూచించును?